www.methukuseema news
Methuku Seema

మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | సోమవారం | 11 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :06 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను,
☎ 9032793832 , 8848667610

పాలమూరుకు నిధులిస్తుంటే...

కళ్లల్లో నిప్పులెందుకు?

- సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే చరిత క్షమించదు
- విద్య, వైద్యం, ఉపాధి అంశాలలో పూర్తిస్థాయిలో పాలమూరును అభివృద్ధి చేస్తాం
- రాష్ట్రం సిద్ధించినా గత పదేళ్ళలో జిల్లాకు తప్పని వివక్ష
- పదేళ్లు కెసిఆర్ ఎంపిగా ఉన్నా అభివృద్ధి శూన్యం
- బిఆర్ఎస్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం మహబూబ్ నగర్ లోని కురుమూర్తి దేవస్థానంలో పూజలు

మహబూబ్‌నగర్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : ఉమ్మడి జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ప్రాజెక్టులు పూర్తి చెయ్యకపోతే చరిత క్షమించదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి స్వామి దేవస్థానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసన సభ్యులు జి, మధుసూదన్ రెడ్డి మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తో కలిసి స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ముఖ్యమంత్రికి దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. తొలత దేవాలయ గోపురం వద్ద శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి రోడ్డు మార్గం ఏర్పాటుకు 3.7 కి మీలు ఘాట్ రోడ్డు, ఎలివేటెడ్ కారిడార్, దేవస్థాన ఇతర అభివృద్ధి మిగతా 2 లో..

క్రోని క్యాపిటల్స్ నుంచి ఝార్ఖండ్ ను

కాపాడండి

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి ఝార్ఖండ్ న ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాంచీ,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జార?ం డ్ కు విముక్తి కల్పించండి... ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎఐ సి సి సీనియర్ పరిశీల కుడు, స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఝార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్య కర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సబ గలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఝార?ండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు . డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఝార?ండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మిగతా 2 లో..

పెట్టుబడులు పెట్టండి

- తెలంగాణలో సులభతర వాణిజ్య విధానాల వల్ల పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం మలేషియా పారిశ్రామిక వేత్తలతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో తాము తీసుకువచ్చిన సులభతర వాణిజ్య విధానాల వల్ల పరిశ్రమల స్థాపనకు దేశంలో ఎక్కడా లేనంత అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మలేషియా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన శ్రీధర్ బాబు ఆదివారం కౌలాలంపూర్లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. స్థానిక తెలంగాణా ఎన్నారైలు ఏర్పాటు చేసిన ఈ ఈ సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్ట డానికి ముందుకు రావాలని ఆయన పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. మలేషియా భారత్ల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని తాము కోరుకుంటున్నట్లు ఆయన వివరించారు. రెండు దేశాల సంస్కృతుల్లో అనేక సారూప్యతలు మిగతా 2 లో..

కాంగ్రెస్ ఓబీసీలను

విభజించాలని చూస్తోంది

- ఝార్ఖండ్ సంకీర్ణ ప్రభుత్వం సహజవనరులను దోచుకుంది

రాంచీ,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్– జేఎం ఎం ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించకూడదు అంటే ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యత ఉన్నప్పుడే భద్రత ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఓబీసీలు, గిరిజనులు, దళితుల మధ్య ఐక్యత ఏర్పడనంత వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని పేర్కొన్నారు."కాంగ్రెస్, జేఎంఎంలు పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవి ఎంతకైనా దిగజారుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతూ దేశాన్ని దోచుకుంది. ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 125 కంటే ఎక్కువ ఉపకులాలు ఓబీసీలుగా పరిగణించబడుతున్నాయి. ఉపకులాలను ఒక దానితో ఒకటి ఇరకాటంలో పెట్టడం ద్వారా కాంగ్రెస్, జేఎంఎంలు ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని అనుకుంటున్నాయి. కాబట్టి ప్రజల్లో ఐక్యత ఉంటేనే భద్రత ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు కోరుతున్నాయని.. అది కానీ జరిగితే మళ్లీ మన సైనికులు ఉగ్రవాద దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో మిగతా 2 లో..

పాలమూరుకు నిధులిస్తుంటే...కళ్లల్లో నిప్పులెందుకు?

మొదటి పేజీ తరువాయి నిధులతో మంజూరు చేసిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పాలమూరు జిల్లా సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని నిధుల కేటాయిస్తుంటే, కొంతమంది దుర్మార్గులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఆరు, ఏడు దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న ప్రాంతంలో వలసలు ఆపాలని చేస్తున్న భగీ రథ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని వివిధ రకాల ఆరో పణలు చేసి చిల్లరమల్లర రాజకీయాలకు తెర లేపా లని చూస్తున్నారని మండిపడ్డారు. తన జిల్లాకు నిధులు కేటాయించి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకోకపోతే చరిత్ర తనను క్షమించదని, దయచేసి తమ జిల్లా అభివృద్ధిని అడ్డుకోకండన్నారు. నిధుల కేటాయింపు విషయంలో అడ్డ పడితే చరిత్రలో చరి త్రహీనులుగా మిగిలిపోతారన్నారు. పాలమూరును విద్య వైద్యం, ఉపాధి ఈ మూడు అంశాలపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో వలసల జిల్లాగా పేరు తెచ్చు కున్న పాలమూరుకు వచ్చిన కెసిఆర్ ను మహబూబ్ నగర్ నుంచి ఎంపిగా పంపితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రెండు పర్యాయాలు, పది సంవ త్సరాలుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించలేని, కేవలం ఆయన తన ప్రాంత అభివృ ద్ధికి మాత్రమే నిధులు మళ్ళించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం సిద్ధిం చిన తర్వాత సైతం పాలమూరు జిల్లా వివక్షకు గురైందని ఆ వివక్ష నుంచి బయట పడేటందుకు అరవై యేండ్ల తరువాత అవకాశం దొరికింది అని ఆయన చెప్పారు. పాలమూరు జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెద పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని, ఇక్కడ ఉన్న యువతకు నైపుణ్య శిక్షణలు అందించి వారికి చక్కని భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. పాలమూరు జిల్లాలోని మన్యం కొండ కురుమూర్తి స్వామి దేవాలయాల అభివృద్ధికి ప్రణా ళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు బిటి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ప్రణాళి కలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాల్లోని కురుమూర్తి దేవస్థానానికి ఘాట్ రోడ్డు ఏర్పా టుకు నిధులు మంజూరు చేయాలని అక్టోబర్ 11 న స్థానిక శాసన సభ్యులు కోరితే నవంబర్ 10 న రూ. 110 కోట్ల నిధులతో ఘాట్ రోడ్డు, ఎలివేటర్ కారి డార్, ఇతర పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. వచ్చె బ్రహ్మోత్సవాల వరకు ఘాట్ రోడ్డు ను ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లా డుతూ అడిగిన వెంటే దేవస్థానానికి నిధులు మంజూరు చేసి నేడు స్వయంగా శంఖుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్య వా దాలు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు జిల్లేల చిన్నా రెడ్డి, మహబూబ్ గనర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర నియోజ కవర్గం శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలె క్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అద నపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

క్రోని క్యాపిటల్స్ నుంచి ఝార్ఖండ్ ను కాపాడండి

మొదటి పేజీ తరువాయి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా చేసిన జోడో యాత్రతో దేశంలో ప్రజాస్వా మిక శక్తులను కం చేశారని అన్నారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. విద్వేషాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని వివరించారు. అదే సందర్భంలో ఈ దేశం లోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చా రని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ఈ దేశాన్ని కాపాడేం దుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుం దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఝార?ండ్ వనరులు రక్షించబడ తాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలి అందుకు ఇండియా కూటమి అభ్య ర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబ డిదారుల చేతుల్లో జార?ండ్ రాష్ట్రాన్ని పెట్టేం దుకు బిజెపి ప్రయత్నిస్తుందని చైతన్యం గల కాంగ్రెస్ కార్యకర్తలు ఝార?ండ్ రాష్ట్రాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఝార?ండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే కూటమి అభ్యర్థులను అందరినీ గెలిపించాలన్నారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మిర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, ఝార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు తారిక్ అన్వర్ షకీల్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు స్థానిక నియోజక వర్గ నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

పెట్టుబడులు పెట్టండి

మరింత తేలిక అవుతుందని శ్రీధర్ బాబు ఆకాంక్షిం చారు. పెట్టుబడులతో తమ దేశానికి వచ్చే వారం దరికీ హైదరాబాద్ ఎంట్రీ పాయింట్ ఆహ్వానం పలుకుతోందని ఆయన వెల్లడించారు. డిసెంబరులోగా తెలంగాణను సందర్శించేం దుకు తాము ఏర్పాట్లు చేస్తున్నామని మలేషియా పారిశ్రామిక వేత్తలకు ఆయన వివరించారు. అనూహ్య పరిస్థితుల్లో ప్రజాసేవలోకి వచ్చిన తాను ప్రజా ప్రతినిధిగా నవంబరు 10 వ తేదీతో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విషయం ఇక్కడి మిత్రులు చెప్పేదాక తనకు గుర్తు లేదని అన్నారు. ఈ సందర్భంగా తనకు అభినందనలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్టు వెల్లడించారు. రెండున్నర దశాబ్దాల రాజ కీయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీలో ఎంతో ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తూ వచ్చిన అధినేత సోనియా గాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఎప్పటికీ రుణపడి ఉంటా నని అన్నారు. మంత్రిగా తాను పనిచేసిన నలు గురు ముఖ్యమంత్రులు తన పట్ల ఎంతో ఆదరాభి మానాలు కనబర్చారని తెలిపారు. ఇన్నేళ్లుగా తనను ఆదరిస్తున్న సహచరులకు, తన వెంట నిలి చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బియ్యం దిగుమతి మలేషియా హామీచేసుకుంటామని తెలంగాణ బియ్యాన్ని తాము దిగుమతి చేసుకుంటామని మలేషియన్ దిగుమతి దారుల హామీ ఇచ్చారు. ఆదివారం మలేసియాలో జరిగిన బిజినెస్ మీట్లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవ సాయ విశ్వ విద్యా లయం వైస్ ఛాన్సులర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ తెలంగాణలో సాగు చేస్తున్న వరి ధాన్యం రకాల గురించి. వాటి నాణ్యత తదితర అంశాలను మలేషి యన్ బిజినెస్ మీట్ లో వివరించారు. కాగా అదే సమ యంలో తెలంగాణ వ్యవసాయ పంటల గురించి వివరిం చిన మంత్రి శ్రీధర్ బాబు వివరించగా, తెలంగాణ బియ్యాన్ని తాము దిగుబడి చేసుకుంటామని బియ్యం దిగు మతి దారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ఓబీసీలను విభజించాలని చూస్తోంది

మొదటి పేజీ తరువాయి ఆర్టికల్ 370ని తీసుకువచ్చారని, ఏడు దశాబ్దాలుగా అక్కడ రాజ్యాంగం అమలులో లేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పేరుతో తొలిసారిగా జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారని, ఇదే అంబేద్కర్ (ఎవటజీతీ)కు ఆయన అర్పిస్తున్న నివాళి అని మోదీ అన్నారు. చొరబాటుదారులను తరిమికొట్టేందుకు, అవినీతి నిర్మూలనకు ఝార?డ్లో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం అవసరమని ప్రధాని పేర్కొన్నారు. అధికార జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణం సృష్టించిన రిక్రూట్మెంట్ మాఫియా, పేపర్ లీక్ మాఫియాలను జైలుకు పంపుతామని, యువత భవిష్యత్తుతో ఆడుకున్న వారిని వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. రాష్ట్రంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ప్రధాని ఆరోపించారు. ఇండియా కూటమి ప్రజలను దోచుకుందని దుయ్యబట్టారు. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతికి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దశాబ్ద కాలంగా ఝార?ండ్కు రూ. 80,000 కోట్లు కేటాయించడానికి ఇబ్బందులు పడ్డారని.. తమ ప్రభుత్వం గత పదేళ్లలో రాష్ట్రానికి రూ. 3లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిందని ప్రధాని వెల్లడించారు. ఝార?ండ్ సంకీర్ణ ప్రభుత్వం సహజవనరులను దోచుకుంది ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ రాంచీలో భారీ రోడ్ షో నిర్వహించారు. దాదాపు 3కి.మీల రోడ్ షో చేపట్టిన ఆయన.. ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార రథంపై నిలబడి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన ప్రజలు మోదీకి ఘనస్వాగతం పలికారు. ఝార?ండ్ రాజధాని నగరం రాంచీలోని ఓటీసీ మైదానం వద్ద ప్రారంబ మైన ఈ రోడ్ న్యూ మార్కెట్ చౌక్ వద్ద ముగియ నుంది. మోదీ రోడ్ షో నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు జనం ప్రధానిని చూసేందుకు పోటెత్తారు. రోడ్ షోను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అంతకముందు బొకారో, గుమ్లాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించిన ప్రధాని మోదీ జేఎంఎం- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జేఎంఎం సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వ పాలనలో ఇసుక, అటవీ సంపద, నీటి వనరుల దోపిడీతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీకి సైతం లంచం వసూలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజా ధనాన్ని దోచుకుంటే మోదీ సర్కార్ సహించదన్న ఆయన.. దోపిడీకి పాల్పడితే జైలు జీవితం గడపాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఝార్ఖండ్ రాబోయే 25 ఏళ్లకు వచ్చే ఐదేళ్లే ఎంతో కీలకమని, ప్రజలు వేసే ఓటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసేలా ఉండాలన్నారు.

ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయడంలేదన్న హరీశ్ రావు

హైదరాబాద్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో హామీలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు చెబుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో వరి మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్టు రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో గప్పాలు కొట్టాడని వెల్లడించారు. "రైతుల నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడం, మద్దతు ధరకు రూ. 500 బోనస్ ఇవ్వడం అంటే... మభ్యపెట్టి అబద్ధాలు చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి రావడం కాదు రేవంత్ రెడ్డి గారూ! పౌరసరఫరాల శాఖ మంత్రి సొంత జిల్లా మిర్యాలగూడలో నడిరోడ్డెక్కి ఆందోళన చేస్తున్న రైతన్న దీనస్థితిని పట్టించుకోండి ముఖ్యమంత్రి ...!రైతులు రోడ్డు ఎక్కకుండా, ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై రూ. 500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి" అంటూ హరీశ్ రావు డిమాండ్ చేశారు.

పొంగులేటి శ్రీనివాస రెడ్డికి 'బాంబుల శాఖ' అని పెట్టండి -కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖ ఏదో నాకు తెలియదు. కానీ ఆయనకు 'బాంబుల శాఖ' అని పెట్టండి. ఎందుకంటే ఈ బాంబు పేలుతుంది... ఆ బాంబు పేలుతుందని అన్నారు. మరి ఏ బాంబు పేలి కాంగ్రెస్‌లో ఎవరు ఎగిరిపోతారో ఆయనకే ఎరుక. మాకు తెలియదు. కానీ ఒకటి మాత్రం పక్కా. వాళ్లని మాత్రం వదిలిపెట్టం. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాల వారోత్సవం మేము నిర్వహిస్తాం" అని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7కు ఏడాది పూర్తవుతుంది. వారోత్సవాలు, విజయోత్సవాలు చేయాలట. వీళ్లేదో పీకి పందిరేశారట. మేము కూడా చేస్తాం. నవంబర్ 29 నాడు కేసీఆర్ నిరాహార దీక్ష మొదలుపెట్టిన రోజు. అవసరమైతే మేము కూడా పార్టీలో చర్చించి వీళ్ల పరిపాలనా వైఫల్యాల వారోత్సవం చేస్తాం, ప్రకటిస్తాం. ఏ శాఖలో ఏ వర్గాన్ని ఎంత మోసం చేశారో మేము చెబుతాం. పాదయాత్రలు, మిగతా కార్యక్రమాలు తర్వాత ఉంటాయి" అని కేటీఆర్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్‌ను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. అయితే ఏ కార్యక్రమంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారనేది పేర్కొనలేదు.

మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన - కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఏడాది కిందట కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని.. కానీ ఇప్పటివరకు అందులో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారో ఎవరికీ స్పష్టత లేదని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సర్వే చేపట్టారని ఆరోపించారు. ఏం సాధించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వారోత్సవాలు జరపాలనుకుంటోందని ప్రశ్నించారు కేటీఆర్. తాము కూడా కాంగ్రెస్ వైఫల్యాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మరోవైపు మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి హరీష్‌రావు. రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే అని.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు గ్యారేజ్‌కు పోయాయని విమర్శించారు. రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని.. వారి బెదిరింపులకు భయపడేది లేదని బీఆర్ఎస్ నేతలు మరోసారి స్పష్టం చేశారు.

సర్వేలో నిర్లక్ష్యం చేయొద్దు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రోజువారి నివేదికలను నిర్ణీత సమయంలోగా అందించాలన్నారు. ఎన్యుమేరేటర్స్ లను సూపర్వైజర్స్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేలో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రధమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంభించాలని. సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ ట్రస్ట్ పేద విద్యార్థులకు ప్రోత్సహం

- టీ పీ సీ సి ఎస్సి సెల్ కన్వీనర్ సాల్మన్ రాజ్

పాపన్నపేట,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎన్ఎంఆర్ ట్రస్ట్ ముందుంటుందని టీ పీ సీ సి ఎస్సి సెల్ కన్వీనర్ సాల్మన్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు పాపన్నపేట మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలల్లో చదువుతూ జిల్లా స్థాయి పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మహమ్మద్ అహ్మద్ మిలాద్, సాయి చరణ్ లను సన్మానించి ఎన్ఎంఆర్ ట్రస్ట్ తరుపన నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్బంగా సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ప్రతిభ గల గ్రామీణ క్రీడాకారుల ను ప్రోత్సహించేందుకు ఎన్ఎంఆర్ ట్రస్ట్ సిద్ధంగా ఉందన్నారు. వారికి అవసరమయ్యే స్పోర్ట్స్ పరికరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేలా హైదరాబాద్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సందర్బంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అన్నారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. అనంతరం యువత కు వాలీబాల్ కిట్ బహుకరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచ ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇస్మాయిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, పాషా చందర్ నర్సింలు తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు

- 18,700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

మెదక్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది. ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి. గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. , జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ము. న్సిపల్ కమిషనర్ సంబంధిత ప్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రచారానికి పాల్పడుతున్న టిఆర్ఎస్

నర్సాపూర్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : రైతుల పక్షాన నిలుస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నాయకులు గ్లోబల్ ప్రచారానికి దిగుతున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. నర్సాపూర్ లో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై హరీష్ రావు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్

హత్నూర,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామ శివారులో గల పుణ్యక్షేత్రమైన శ్రీ దత్తాచల క్షేత్రం (దత్తాలయ్య గుట్ట) దత్తాత్రేయ స్వామి ఆలయంలో మెదక్ నియోజవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన నీలం మధుకు పార్టీ నాయకులు, ఆలయ అర్చకులు, ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆలయంలోని దత్తాత్రేయ స్వామి పూజలు నిర్వహించి దేవదర్శనం చేసుకున్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన దత్తాత్రే య స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగనన సర్వేను ప్రజలు వారి ఆర్థిక స్థితిగతుల, సామాజిక స్థితిగతులపై, విద్య, స్థితిగతులపై అధికారులకు సహకరించి రాయించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ద్వారా దేశంలోనే ఒక రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. కుల గణన ద్వారా వారి ఆర్థిక , సామాజిక , విద్య, స్థితిగతులు తెలుస్తుందనె ముఖ్య ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ కులగనన మన రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కుల గణన సర్వే జరిపించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన చేస్తున్నారని ఆయన తెలిపారు. కుల గణన ద్వారా స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు ఎస్సీలకు సంపర్ణ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యం, మణిదీప్, నరేందర్ , నీళ్ల మధు ముదిరాజ్ యువసేన నాయకులు వెంకటేష్ మధుర గ్రామానికి చెందిన నాయకులు రవి ముదిరాజ్, నల్లోల్ల పెంటయ్య, వల్లి గారి సాయికుమార్, మాదారం మాజీ ఉపసర్పంచ్ పర్మయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మెట్టెలు పంపిణీ చేసిన బిట్ల మహేష్

హత్నూర,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం కు చెందిన కడెమొల్ల వెంకటేష్, పద్మల కూతురు అఖిల వివాహానికి బిజెపి జిల్లా నాయకులు బిట్ల మహేష్, పుస్తె మెట్టెలు అందచేయడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి హనుమంతు, బిజెపి నాయకులు రాకేష్, నాగరత్నం గౌడ్, ధనుంజయ గౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


IIT Ramaiah's
ISTA GROUP OF INSTITUTIONS
PRAGATHI NAGAR, ODF VENTURE - III, SANGAREDDY CONTACT: 7033444992, 7033444993
TELANGANA I ANDHRA PRADESH
NEW CAMPUS
CHIEF GUEST
SRI. V.V.(JD) LAKSHMINARAYANA,
IPS. GARU
ON MONDAY, 11th NOVEMBER
2024, @ 9.30 Am
Venue: at Geetha Nagar,
Sangareddy
ISTA
ISTA

సంగారెడ్డి పట్టణంలోని ఐఐటి రామయ్య ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ జూనియర్ కళాశాల సిబ్బంది సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక పట్టణంలోని గీత నగర్ లో కొత్త క్యాంపస్ ప్రారంభించనున్నట్లుగా ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ పి ఎస్ శ్రీ వి వి జేడీ లక్ష్మీనారాయణ హాజరవుతున్నారన్నారు.అ ఈ కార్యక్రమానికి కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

కౌడిపల్లి,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండల కేంద్రంలోనీ కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ను ఆదివారం పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన యంపిడిఓ - మాసూద్ షరీఫ్

రాయికోడ్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు తమ వివరాలు అందించి సిబ్బందికి సహకరించాలని యంపిడిఓ మాసూద్ షరీఫ్ కోరారు. ఆదివారం నాడు గ్రామంలో నిర్వహిస్తున్న కుల గణన సర్వేను యంపిడిఓ పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. కులగణ సర్వేను పక్కగా చేపట్టాలని, గ్రామస్తులందరు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఎన్యూమరేటర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశి రవికుమార్, బొగ్గులంపల్లి ఎత్తిపోతల రైతు సమన్వయ కమిటీ చైర్మన్ యాదుల్ పటేల్, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, గ్రామస్తులు సాయిలు, బోయిని సంగయ్య, కుమ్మరి సంగయ్య, మ్యాతరి నర్సిములు మరియు గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మిక తనిఖీ

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆదివారం కోహెడ మండలంలోని బస్వాపూర్ మరియు హుస్నాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా సందర్శించి ఎన్యుమారేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రజలతో ఓపికగా వ్యవహరించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజల నుండి నిర్ణిత సమాచారాన్ని సేకరించి జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు అంత కృషి చేయాలని అన్నారు. ఎవరికైనా సర్వేపై సందేహాలు ఉంటే వాటిని కూడా నమోదు చేసుకొని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. సూపర్వైజర్లు ప్రతిరోజూ సర్వేను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దారులు తదితరులు ఉన్నారు.

సదాశివపేటలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఆర్డిఓ రవీందర్ రెడ్డి

సదాశివపేట,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు తమ వివరాలు అందించి సహకరించాలని ఆర్డీవో రవీందర్ రెడ్డి కోరారు. ఆదివారం సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో నిర్వహిస్తున్న కులగన సర్వేను ఆర్డిఓ రవీందర్ రెడ్డి పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. కులగణ సర్వేను పక్కగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, ఆర్ ఐ అనంతయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బైండ్ల కుల సంఘం ప్రస్తుత భౌగోళిక పరిస్థితులపై జీవన స్థితిగతులు

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : బైండ్ల కుల సంఘం ప్రస్తుత భౌగోళిక పరిస్థితుల జీవన స్థితిగతులపై ఇబ్బందులను విశ్లేషిస్తూ బైండ్ల కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైండ్ల రామ్ చందర్ ఒక ప్రకటన లో యావత్ తెలంగాణ రాష్ట్ర బైండ్ల బంధువులకు, కులస్తులకు తెలియజేశారు. మన తాతలు, ముత్తాతలు మరియు మన పూర్వికులు అందరూ కులవృత్తినే నమ్ముకొని ఉండడం వలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అంటే ఎలాంటి అభివృద్ధి చెందలేదు (విద్యా, ఉద్యోగ , రాజకీయం పరంగా, ఆర్థికంగా మరియు సామాజికంగా) వాళ్ళు జీవితాంతం పేదవారిగానే ఉండిపోయారు. తాము కులవృత్తిని నమ్ముకుని రేణుక మాతను పూజిస్తూ, ఆ దేవతను కీర్తిస్తూ, ఆమె కథలు చెప్పుకుంటూ, ఉచితంగా లేదా తక్కువ డబ్బులకు పెళ్లిళ్లు చేస్తూ, కొన్ని ప్రాంతాల్లో తమకు వతను ఉన్న గ్రామాలలో బిక్షాటన కూడా చేశారు. వారు జీవితాంతం ఆకలి తీర్చుకునే ప్రయత్నంలో, మరియు తన పిల్లల ఆకలి తీర్చే ప్రయత్నంలోనే దొరికిన దానితో సంతోషపడి జీవితాంతం బతికేశారు. కొన్ని కొన్ని గ్రామాలలో ప్రభుత్వం బతకడానికి ఇచ్చిన ఇనాం భూములను, తవ్వెడు మానేడు అడ్డెడు గింజలకు అమ్మేయడం లేదా పిల్లల పెళ్లిళ్ల సమయంలో కొద్దిపాటి డబ్బులకు అమ్మేయడం చేసి ఎలాంటి భూములు చేతిలో లేకుండా ఉండిపోయారు. అదే విధంగా అసైన్డ్ భూములను కూడా సాగు చేయకుండా అవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితిలో కూడా కొందరు ఉన్నారు. వాటిని కూడా అమ్మేసి పరాదీనం చేసిన వారు కూడా ఉన్నారు. ఎక్కడ కూడా ఎకరాలు కాదు కదా ఒకటి రెండు కుంటలు కూడా పట్టా భూమిలేని బైండ్ల కులస్తులు చాలామంది సుమారు 98% ఉన్నారు. బైండ్ల కుల సంఘం తెలంగాణ యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటంటే ప్రస్తుతం ఉన్న మన బైండ్ల కుల యువకులు మరియు విద్యార్థులే మన తాత ముత్తాతల తరం, తండ్రుల తరం ఎలాగో గడిచిపోయింది. గతాన్ని గుర్తు చేసుకుంటూ బాధపడుతూ బతకడంతో వచ్చేదేమీ ఉండదు. (1).మన యువకులు మరియు విద్యార్థులు గత చేదు అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆ కారు మబ్బులను చీల్చుకుంటూ అందరూ కాంతిపుంజంలా బాగా చదువుకొని మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి. ఎందుకంటే ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం వస్తే దాని వెలుతురు ఆ కుటుంబం అంతా ప్రసరిస్తుంది. అతడు /ఆమె తన తర్వాత తరాలను కూడా బాగుచేసుకోనగలరు. లేదా (2).మంచి వ్యాపారం లోనో స్థిరపడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. లేదా (3).సాధ్యమైతే రాజకీయంగా అభివృద్ధి చెందాలి. అంటే ఇక్కడ కులవృత్తిని పూర్తిగా మానివేయాలని మేము చెప్పడం లేదు. మంచి ప్రభుత్వ ఉద్యోగం లేదా మంచి వ్యాపారం లేదా మంచి రాజకీయ నాయకత్వం సాధించిన తర్వాత కులవృత్తి కూడా నేర్చుకొని ఉండాలి. అవసరమైనప్పుడు చేయగలగాలి. అంతేగాని కులవృత్తినే ప్రధాన వృత్తిగా ఎంచుకొని బతుకులు నాశనం చేసుకోకూడదు. మనకు మన కులవృత్తి అనేది అదనపు ఆదాయంగా ఉండాలి. తప్పితే దానినే ప్రధానవృత్తిగా ఆధారపడి ఉండకూడదు అనేది మన ఉద్దేశం. ప్రభుత్వ ఉద్యోగం సాధించ లేనప్పుడు, ఏదైనా వ్యాపారం సరిగ్గా చేయలేనప్పుడు, రాజకీయంగా,ఆర్థికంగా ఎదగలేనప్పుడు చివరి అవకాశంగా కులవృత్తిని నమ్ముకుంటే పర్వాలేదు. కానీ మీకు మంచి ఆర్థిక స్థిరత్వం సామాజిక సమానత్వం ఇవ్వలేని కులవృత్తిని మాత్రమే నమ్ముకొని జీవిస్తే నీ తరమే కాదు నీ తర్వాతి తరం కూడా బాగుపడడం సాధ్యం కాదు. అందుకని బైండ్ల కుల పెద్దలారా మన తరం కూడా ఎలాగో గడిచిపోతుంది. కానీ మన పిల్లల భవిష్యత్తును ఒకసారి ఊహించండి. వారికి చదువు ప్రాముఖ్యతను తెలియజేయండి. ఉద్యోగం సాధించాల్సిన ఆవశ్యకతను తెలియజేయండి. వారిలో ఉన్న చెడు వ్యసనాలను దూరం చేయండి. వారి ముందు మీరు కూడా ఎలాంటి దురలవాట్లకు బానిస కాకండి. మన పిల్లలను బాగా చదివించి వాళ్ళు ఉద్యోగం సాధించే వరకు మన వంతు సహాయం చేద్దాం వారిని ప్రోత్సహిద్దాం. "ప్రతి బైండ్లోని ఇంట్లో -

---

విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం లో ధ్యాన శిక్షణ శిబిరాలు

కొండాపూర్,నవంబర్ 11 (మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లోని విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం లో ధ్యాన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల కొరకు ఆనపాన ధ్యానం శిబిరము నిర్వహించడం జరుగుతుందని రిటైర్డ్ ఏఈ అంజయ్య తెలిపారు. ఆదివారం జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్ ఎల్ ఆర్ పాఠశాల ఆవరణలో పిల్లల పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన విద్యార్థులకు ధ్యాన శిక్షణ ద్వారా విద్యార్థులకు లభించే లాభాలపై అవగాహన కల్పించారు. ధ్యానం ద్వారా నైతిక విలువలు పెరుగుతాయి ఏకగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. పరీక్షలు అంటే భయం తొలగిపోతుందని తమ పట్ల తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల సానుకూల ధోరణి పెరుగుతుందన్నారు. ఈ సాధన విధానం శాస్త్రీయమైనదని అందరికీ ఆమోదయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రామ్ చందర్ బండారి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

మెతుకు సీమ దిన పత్రికలో పని చేయుటకు మండలాల వారిగా విలేకరులు కావలెను

సంగారెడ్డి జిల్లాలో : ఐడిఏ బొల్లారం, పటాన్చెరువు రామచంద్రాపురం, అమీన్పూర్, జోగిపేట, వట్పల్లి, కోహిర్, జహీరాబాద్ ఝరాసంగం, న్యాల్కల్, మానూర్, నారాయణఖేడ్, కంగ్టి, నాగలి గిద్ద, కాలిహేర్.

ఆసక్తి గా ఉన్న పురుషులు ఫోన్ చేయాల్సిన మా ఫోన్ నంబర్స్

9032793832
8848667610

www.methukusima.news Methuku Sima
మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక

1

విలేకరులు కావలెను

మెతుకు సీమ దిన పత్రికలో పని చేయుటకు మండలాల వారిగా విలేకరులు కావలెను

మెదక్ జిల్లాలో : మెదక్, హవేలీ ఘనపూర్, నిజాంపేట్, పాపన్నపేట్, చిన్న శంకరంపేట, శివం పేట్, కొల్చారం, తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, పెద్ద శంకరంపేట, చేగుంట, రేగోడు, అల్లాదుర్గం .

ఆసక్తి గా ఉన్న పురుషులు ఫోన్ చేయాల్సిన మా ఫోన్ నంబర్స్

9032793832
8848667610

www.methukusima.news Methuku Sima
మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక

2

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com